ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



నెల్లూరు(దర్గామిట్ట) : కేక్ కట్ చేస్తున్న జేసీ కూర్మనాథ్

నెల్లూరు(దర్గామిట్ట) : జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. డీఆర్వో లవన్న, నెల్లూరు ఆర్డీఓ మలోలాతో పాటు కలెక్టరేట్ ఉద్యోగులు జేసీని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఏఓ షఫీమాలిక్, తహసీల్దార్లు శాంతకుమారి, సోమ్లా బణావత్, డిప్యూటీ తహసీల్దార్లు అనిల్‌కుమార్ యాదవ్, ఖమరున్నిసా సిబ్బంది ఉన్నారు.

నుడా కార్యాలయంలో..

నెల్లూరు(బారకాసు): నగరంలోని నూతనంగా నిర్మించిన నుడా కార్యాలయంలో సోమవారం చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ కేక్‌ను కట్ చేశారు. కార్యాలయ సిబ్బంది ఆయనకు పూలబొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నుడా వైస్ చైర్మన్ బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ కార్యాలయంలో

నెల్లూరు(పొగతోట): నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ సీఈఓ భూపతి చిరంజీవి ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు జరిగింది. ఆయన కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పరిపాలనాధికారులు జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

25 కళాసంఘాల ఆధ్వర్యంలో..

నెల్లూరు(బృందావనం) : ట్రంకురోడ్డులో గాంధీబొమ్మ వద్ద ఉన్న అమరావతి చాంబర్‌లో 25 కళాసంఘాల ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘ అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి కేక్ కట్ చేసి కళాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024లో కళాకారులందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో 25 కళాసంఘాల కన్వీనర్లు దొర్నాల హరిబాబు, అమీర్‌జాన్, ఎన్.హరనాథ్‌రెడ్డి, భాస్కర్, కోసూరు రత్నం, బండి చిట్టిబాబు, నెల్లూరు నారాయణబాబు తదితరులు పాల్గొన్నారు.



నెల్లూరు(బృందావనం) : కేక్ కట్ చేస్తున్న అమరావతి కృష్ణారెడ్డి



నెల్లూరు(బారకాసు): నుడా కార్యాలయంలో కేక్ కటింగ్



జెడ్పీ కార్యాలయంలో..

క్లుప్తంగా

జయభారత్‌లో వాస్కులర్ సర్జరీ విభాగం



మాట్లాడుతున్న డాక్టర్ సుదర్శన్‌రెడ్డి

నెల్లూరు సిటీ : జయభారత్ హాస్పిటల్లో వాస్కులర్ సర్జరీ విభాగాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వాస్కులర్ సర్జన్ డాక్టర్ సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని జయభారత్ హాస్పిటల్‌లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ డయాలసిస్ పేషెంట్స్‌కు పిస్టులా ఆపరేషన్ చేయడానికి నరాలు దొరక్కపోయినా, అనేక సార్లు ఆపరేషన్ చేసి ఫెయిల్ అయినా ప్రత్యేక పద్ధతిలో ఆపరేషన్‌లు చేసుకునే అవకాశం ఉందన్నారు. గతంలో ఈ సర్జరీలు చేయించుకోవడానికి హైదరాబాద్, చెన్నైలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు నెల్లూరులోని జయభారత్ హాస్పిటల్‌లో అందుబాటులోకి తెచ్చామన్నారు. రక్తనాళాలకు సంబంధించిన వ్యాధులు, కాళ్ల పుండ్లు, వెరనికోస్ వెయిన్స్ వారికి వైద్యం చేస్తామన్నారు. ప్రతి శని, ఆదివారాల్లో జయభారత్ హాస్పిటల్‌లో ఓపీ, ఆపరేషన్‌లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో హాస్పిటల్ మేనేజర్ గురుప్రసాద్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, డయాలసిస్ టెక్నీషియన్స్ వాణి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

వెంకటాచలం: మోటార్‌బైక్ అదుపుతప్పి ఓ వ్యక్తి గాయపడిన ఘటన మండలంలోని సర్వేపల్లి సమీపంలో సోమవారం జరిగింది. స్థానికుల కథనం మేరకు.. నాయుడుపేట పట్టణానికి చెందిన మనోహర్ పని నిమిత్తం బైక్‌పై ముత్తుకూరుకు వెళ్లాడు. తిరిగి నాయుడుపేటకు బయలుదేరాడు. సర్వేపల్లి సమీపంలో కృష్ణపట్నం పోర్టు రోడ్డుపై ఆటో అడ్డురావడంతో బైక్ అదుపుతప్పింది. ఈ ప్రమాదంలో మనోహర్‌కు గాయపడగా చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

జగనన్న సురక్షపై ప్రత్యేక దృష్టి

కోవూరు : జగనన్న ఆరోగ్య సురక్ష–2 కార్యక్రమ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీఓ శ్రీహరి అన్నారు. మండలంలోని చెర్లోపాళెం పంచాయతీ కార్యాలయ ప్రాంగణాన్ని ఆయన సోమవారం పరిశీలించారు. అనంతరం ఈఓపీఆర్డీ, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేకంగా సమీక్షించారు. ఇప్పటికే వలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది వారి పరిధిలో ప్రతి ఇంటికీ వెళ్లి ఆరోగ్య పరమైన సమస్యలు ఉన్నవారిని గుర్తించి వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నట్లు చెప్పారు. ప్రజలు కూడా జగనన్న ఆరోగ్య సురక్షను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సుఖసంతోషాలతో జీవించాలి

- సిటీ ఎమ్మెల్యే డాక్టర్ అనిల్‌కుమార్



ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీ

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పి.అనిల్‌కుమార్ ఆకాంక్షించారు. నగరంలోని రాజన్న భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మేరిగ మురళీ, నగర నియోజకవర్గ కార్పొరేటర్లు, యువజన విభాగం, విద్యార్థి విభాగం నాయకులు, వైఎస్సార్‌సీపీ నేతలు ఎమ్మెల్యే అనిల్‌ను శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఎమ్మెల్యే అనిల్ ఆకాంక్షించారు.

10 నుంచి యానాదులతో ముఖాముఖి

- యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్రాధ్యక్షుడు పెంచలయ్య



మాట్లాడుతున్న పెంచలయ్య

నెల్లూరు (వేదాయపాళెం) : యానాదులతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఈనెల 10వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసీ పెంచలయ్య తెలిపారు. నగరంలోని వెన్నెలకంటి రాఘవయ్య భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. యానాదుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జిల్లాలో మొత్తం 1,500 యానాది కాలనీల్లో యాత్ర సాగుతుందన్నారు. జిల్లాలో నాలుగు లక్షల మంది యానాదులు ఉన్నారని, 1.80 లక్షల యానాది ఓటర్లతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతి కాలనీలో పర్యటించి క్షేత్రస్థాయిలో వారి సమస్యలను అడిగి తెలుసుకుంటామన్నారు. యానాదుల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం జిల్లా కోశాధికారి ఎల్లంపల్లి రమేష్, సభ్యులు చెంబేటి ఉష, కల్లూరు వరలక్ష్మి, రాపూరు కృష్ణయ్య, మానికల మురళి, ఎల్లంపల్లి శ్రీనివాసులు, మాకాని రవీంద్ర, చలంచర్ల కలుగొలమ్మ, మల్లిక ప్రభావతి, చేవూరు సుబ్బారావు పాల్గొన్నారు.

స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి



అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కమిషనర్ శర్మద

నెల్లూరు(బారకాసు): స్పందనలో వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని సకాలంలో పరిష్కరించాలని ఎన్ఎంసీ అదనపు కమిషనర్ శర్మద ఆదేశించారు. సోమవారం నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేటాయించిన పనులను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలన్నారు. సమస్యలు పునరావృతం కాకుండా పరిష్కారం అందించాలని ఆదేశించారు. వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంస్థ మేనేజర్ ఇనయతుల్లా, రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి, పలు విభాగాలధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



నెల్లూరు (దర్గామిట్ట) : నగరంలోని జేసీ క్యాంపు కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అసోసియేషన్ 2024 క్యాలెండర్, రాష్ట్ర రెవెన్యూ డైరీలను జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీఆర్ఎస్ఏ జిల్లా కార్యవర్గ అధ్యక్ష, కార్యదర్శులు అల్లంపాటి పెంచలరెడ్డి, డానియల్ పీటర్‌రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మురళి, సతీష్, నాగరాజు, ప్రదీప్, అనిల్, గోపికష్ణ రమాదేవి, లక్ష్మి, బాలకోటమ్మ, మాధవరెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ర్యాలీ

నెల్లూరు(బారకాసు): మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నెల్లూరు నగరంలో ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆ యూనియన్ గౌరవాధ్యక్షుడు కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. అనంతరం సమ్మె నోటీసులను తగులబెట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

చిన్నారులకు అభినందన



నెల్లూరు(బృందావనం) : సినీ, జానపద నృత్యాల్లో ఎన్నో పురస్కారాలు, బహుమతులు అందుకున్న చిన్నారులు ఆశ్రిత్, అమితశ్రీలను ఏవీకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో జ్ఞాపికలతో అభినందించారు. నగరంలోని నర్తకిసెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకుడు కేతా సుబ్బారావు పాల్గొని, మాట్లాడారు. కోవూరుకు చెందిన నాలుగో తరగతి చదువుతున్న ఆశ్రిత్, రెండో తరగతి చదువుతున్న అమితశ్రీ 70 నుంచి 100కు పైగా ప్రదర్శనలు ఇచ్చి ఎందరో ప్రముఖుల అభినందనలు అందుకున్నారన్నారు. కార్యక్రమంలో దగ్గపాటి రాధాకృష్ణ, రఘురామిరెడ్డి, వి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



నెల్లూరు(వీఆర్సీసెంటర్) : నగరంలోని కిసాన్ నగర్, జనార్ధనరెడ్డి కాలనీ, హరనాథపురం ప్రాంతాల్లో వివిధ సమస్యలతో బాధపడుతున్న రాజ్యలక్ష్మి, సుభాషిణి, అమూల్యకు రూ.6 వేల వంతున అమ్మ యూత్ ఫౌండేషన్ నిర్వహకులు సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు రమేష్‌బాబు, కార్తికేయ, శశికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా..



సీఎండీతో జిల్లా సర్కిల్ ఎస్ఈ, అధికారులు



డీఆర్‌డీఏ పీడీని కలిసిన అసోసియేషన్ సభ్యులు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ సంతోషరావును సోమవారం జిల్లా సర్కిల్ ఎస్ఈ విజయన్ నేతృత్వంలో అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తిరుపతిలోని కార్పొరేట్ కార్యాలయంలో సీఎండీతోపాటు, ఏపీఎస్పీడీసీఎల్ టెక్నికల్ డైరెక్టర్లు సుబ్బరాజు, శివప్రసాద్‌రెడ్డి, గురవయ్య, చీఫ్ జనరల్ మేనేజర్లు విజయ్‌కుమార్‌రెడ్డి, రమణాదేవిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఎస్ఈ వెంట ఈఈలు సోమశేఖర్‌రెడ్డి, మధు, జనార్దన్, ఇస్మాయిల్, శ్రీధర్ బాలచంద్ర, బెనర్జీ, డీఈఈ శ్రీధర్, ఏఈ చిన్నయ్య ఉన్నారు.

- నెల్లూరు(పొగతోట): నూతన సంవత్సరం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విలేజ్ సెక్రటేరియట్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డిని సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీవీఎస్ఓఏ సభ్యులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ మనోజ్‌కృష్ణ, జనరల్ సెక్రటరీ జనార్దన్, ట్రెజరర్ లోకేశ్, ఈసీ మెంబర్లు హేమంత్ పాల్గొన్నారు.
- నెల్లూరు(బారకాసు) : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్‌ను నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో పలు విభాగాల అధికారులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నెల్లూరు అర్బన్ తహసీల్దార్ నిర్మలానందబాబా, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎస్ఈ సంపత్‌కుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, ఏడీసీ దేవీకుమారి, టీపీఓ ప్రసాద్, మేనేజర్ ఇనయతుల్లా, చక్రపాణితో పాటు పలువురు ఈఈలు, డీఈఈలు ఉన్నారు.



కమిషనర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎంహెచ్ఓ వెంకటరమణ

న్యూ ఇయర్ సందడి



కేరింతలు కొడుతున్న నగర వాసులు

నెల్లూరు నగరంలో నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం అర్ధరాత్రి నుంచి నగర వాసులు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇళ్లల్లో, ప్రధాన కూడళ్లలో కేకులు కట్ చేసి, స్వీట్లు పంచుకున్నారు. యువత కేరింతలు కొడుతూ ఆనందం వ్యక్తం చేశారు. వేకువజామునే తమ ఇష్టదైవాలను దర్శించుకున్నారు. ఏడాదంతా మంచి జరగాలని వేడుకున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నెల్లూరు



వీఆర్సీ సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న సిటీ డీఎస్పీ డి.శ్రీనివాసులురెడ్డి, ట్రాఫిక్ డీఎస్పీ అబ్దుల్ సుభాన్

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో విశేషాలంకరణలో అమ్మవారు



రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

నెల్లూరు(బృందావనం) : నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని నగరంలోని వివిధ ఆలయాలు, మందిరాల్లో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్త సంవత్సరంలో సకలశుభాలు జరగాలని, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని తమ ఇష్టదైవాలను దర్శించుకుని ప్రణమిల్లారు. నగరంలో రంగనాయకులపేటలో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత తల్పగిరి రంగనాథస్వామి ఆలయం, మూలాపేటలోని భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వర స్వామి ఆలయం, సింహపురి గ్రామదేవత ఇరుకళల పరమేశ్వరి ఆలయం, కరెంటాఫీస్ సెంటర్ వద్ద ఉన్న శ్రీరాజరాజేశ్వరి ఆలయం, నవాబుపేటలోని భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయం, వేదాయపాళెంలోని అయ్యప్పస్వామి ఆలయం, గురువాయూరు శ్రీమహావిష్ణు, శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానాల్లో, బాలాజీనగర్‌లోని సాయిదర్బార్ అద్దాల మందిరం, పురమందిరం వద్ద ఉన్న వినాయక స్వామి ఆలయంతో పాటు వివిధ ఆలయాలకు భక్తులు విశేషంగా తరలివచ్చారు. భక్తుల సౌకర్యార్థం ఆయా దేవస్థానాల నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.



సండే మార్కెట్ వద్ద సాయిబాబా మందిరంలో..



క్యాండిల్స్ వెలిగిస్తున్న భక్తులు



బాలాజీనగర్‌లోని అద్దాల సాయిబాబా మందిరంలో..



సాయినాథుని దర్శించుకుంటున్న భక్తులు

అధికారులను కలిసిన ఏపీటీఎఫ్ నేతలు

నెల్లూరు(టౌన్): నూతన సంవత్సరం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ (సర్వీసెస్) మువ్వా రామలింగం, జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవిని ఏపీటీఎఫ్ నేతలు సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డైరీలు, క్యాలెండర్లు అందజేశారు. ఈ ఏడాదిలో విద్యావ్యవస్థలో మంచి ఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సురేంద్రరెడ్డి, ప్రధాన కార్యదర్శి పిచ్చిబాబు, రాష్ట్ర బాధ్యులు ఎస్‌కే ఎండీ రియాజ్, జుల్ఫికర్ అలీ, కృష్ణారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, జనార్దన్, జిల్లా బాధ్యులు మురళీకృష్ణ, కోటేశ్వరరావు, సుంకు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.